నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
04.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

## గురుకుల విద్యార్థికి అవార్డు

ఇంటర్నేషనల్ సైంటిఫిక్ రీసెర్చ్ అసోసియేషన్, పలు యూనివర్సిటీలు సంయుక్తంగా ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌ను బ్యాంకాక్‌లో నిర్వహించారు. దీనిలో సంగారెడ్డిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల లా కాలేజీలో చదువుతున్న నాలుగో సంవత్సరం విద్యార్థి మిట్టకడప తిరుపతి పాల్గొన్నారు. ఈయన 'ఏ క్రిటికల్ స్టడీ– ది లా కమిషన్ అండ్ ఇట్స్ లీగల్ రిఫార్మ్స్ ఇన్ ఇండియా' అనే అంశాన్ని ప్రజెంట్ చేశారు. ఇందుకు తిరుపతికి బెస్ట్ ఓరల్ ప్రజెంటేషన్ అవార్డు లభించింది. మార్చి 31న కాన్ఫరెన్స్ ముగింపు కార్యక్రమంలో తిరుపతి ఈ అవార్డును అందుకున్నారు.

# సంఘ సంక్షేమ శాస్త్రం.. ఉపాధి గణనీయం

### సోషల్ వర్క్ కోర్సు

**పోటీ ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా జ్ఞానంతో పాటు సమాజ పఠనం, నైపుణ్యం, రిపోర్టింగ్, డాక్యుమెంటేషన్, ఎవాల్యుయేషన్, కమ్యూనికేషన్ స్కిల్స్ ఉంటే చాలు మంచి ఉద్యోగం, భవిష్యత్తు మన సొంతం. వీటన్నింటిని అందిస్తున్న కోర్సుగా సోషల్ వర్క్ దిన దినాభివృద్ధి చెందుతుంది. సామాజిక శాస్త్రాల్లో సంప్రదాయక కోర్సులు కాకుండా అభివృద్ధి కోణంలో కొత్తగా ప్రాధాన్యం పొందుతున్న కోర్సుగా సోషల్ వర్క్ ఇటీవల కాలంలో ఎక్కువ ప్రాచుర్యంలోకి వస్తుంది. దీనికి కారణం కోర్సులో బోధించే అంశాలు, ఆసక్తిని కలిగించే స్పెషలైజేషన్స్, వాటికి అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు కూడా విస్తృతంగా ఉండటంతో యువత ఈ కోర్సు పట్ల ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. ప్రస్తుతం ఈ కోర్సును డిగ్రీ, పీజీ, సర్టిఫికెట్ కోర్సుల రూపంలో అందిస్తున్నారు. నేటి యువత ఈ కోర్సు పట్ల ఎక్కువ ఆసక్తి చూపుతున్నా సరైన అవగాహన లేకపోవడం వల్ల అవకాశాలను అందిపుచ్చుకోలేకపోతున్నారు. అందుకే ఈ కోర్సు గురించి, స్పెషలైజేషన్స్, ఉద్యోగావకాశాలు మొదలైన అంశాలు మీ కోసం.**



### సోషల్ వర్క్ ప్రాముఖ్యత

- భారతదేశంలో ప్రాచీన కాలం నుంచి వస్తున్న నానుడి 'మానవ సేవే మాధవ సేవ' అనే సూక్తికి అనుగుణంగా సేవ చేస్తూ సంపాదించే విధంగా, నేటి కాలానికి తగ్గట్టుగా సంప్రదాయాలు, విలువలు, ప్రిన్సిపుల్స్, కట్టుబాట్లు, మానవ సంబంధాలను శాస్త్రీయంగా వివరిస్తూ, సూత్రానుగుణంగా సామాజిక, మానసిక, ఆర్థిక, ఆరోగ్య, ప్రకృతి పరమైన అంశాలు, సామాజిక రుగ్మతలు, పేదరికం, దారిద్ర్యం, నిరుద్యోగం, బాలకార్మిక వ్యవస్థ, నేర ప్రవర్తన, స్త్రీ, శిశు సమస్యలు, సంక్షేమం, వృద్ధాప్య సమస్యలు, వలసలు, గ్రామీణ వ్యవస్థ సమస్యలు, వ్యక్తి స్వేచ్ఛ, మానసిక ప్రవర్తన, ఆరోగ్యం, సమూహం, సముదాయాలు, మానవ వనరుల నిర్వహణ వాటి సమస్యలు, సవాళ్లు, పరిష్కారం మొదలైన అంశాలను క్షుణ్నంగా ఒక శాస్త్రీయ పద్ధతిలో రూపొందించి అందిస్తున్నటువంటి కోర్సే సోషల్ వర్క్ (సంఘ సంక్షేమ శాస్త్రం).
- డిగ్రీ, పీజీలో పై అంశాలను పరిగణనలోకి తీసుకొని విద్యార్థులకు బోధనలో భాగంగా ఫీల్డ్ విజిట్స్, అబ్జర్వేషన్, కాంకరెంట్ ఫీల్డ్ వర్క్, రిపోర్ట్ రైటింగ్, అనాలసిస్, సూపర్‌వైజరీ కాన్ఫరెన్స్‌లు, రూరల్ క్యాంపుల ద్వారా ఎవాల్యుయేషన్ చేస్తూ తద్వారా విద్యార్థులకు సమాజంపై అవగాహన కల్పిస్తుంది.

### స్పెషలైజేషన్స్

- కోర్సులో భాగంగా వివిధ స్పెషలైజేషన్స్ అందిస్తున్నారు. అవి..

1) గ్రామీణ, పట్టణ సముదాయ అభివృద్ధి (రూరల్ అండ్ అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్)
2) వైద్య, మానసిక సంఘ సంక్షేమం (మెడికల్ అండ్ సైకియాట్రిక్ సోషల్ వర్క్)
3) కుటుంబ, శిశు సంక్షేమం (ఫ్యామిలీ అండ్ చైల్డ్ వెల్ఫేర్)
4) మానవ వనరుల నిర్వహణ (హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్)
5) నేర, దిద్దుబాటు సంఘ సంక్షేమం (క్రిమినాలజీ అండ్ కరెక్షనల్ సోషల్ వర్క్)

- పై స్పెషలైజేషన్స్‌కు అనుగుణంగా ఉద్యోగ కల్పన, అవకాశాలు కూడా పుష్కలంగా ఉన్నాయి.
- ఈ కోర్సు పూర్తి చేసిన తర్వాత ఏ ఉద్యోగంలో స్థిరపడాలో దానికి సంబంధించిన పలు అవకాశాలు, ప్రాంగణ నియామకాలు (క్యాంపస్ ప్లేస్‌మెంట్స్) కింది విధంగా ఉన్నాయి.
- గవర్నమెంట్ వ్యవస్థలు (జీవోలు), స్వచ్ఛంద సంస్థలు (ఎన్‌జీవోలు), ట్రస్టులు, హాస్పిటల్స్, రిహాబిలిటేషన్ సెంటర్లలో అవకాశాలు మెండుగా లభిస్తాయి.
- వైద్య, మానసిక సంఘ సంక్షేమంలో స్పెషలైజ్డ్ అయితే కింది సంస్థల్లో ఉద్యోగావకాశాలు ఉంటాయి.

### ఉద్యోగ హోదాలు (వివిధ వ్యవస్థల్లో)...

- ప్రభుత్వ వ్యవస్థల్లో అన్ని రూరల్ డెవలప్‌మెంట్ పథకాల్లో ముఖ్యంగా, మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్), నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్ మిషన్ (ఎన్‌యూఎల్ఎం), నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ (ఎన్ఆర్‌హెచ్ఎం), మినిస్ట్రీ ఆఫ్ ఫ్యామిలీ అండ్ వెల్ఫేర్ (ఎంఎఫ్‌డబ్ల్యూ), ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఐఆర్‌డీపీ), నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ (ఎన్ఎఫ్ఎస్ఎం), డీఆర్‌డీఏలో తరచుగా ప్రకటనలు వెలువడుతుంటాయి. వీటిలో
  1) ప్రాజెక్ట్ డైరెక్టర్
  2) అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్
  3) ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్
  4) ప్రోగ్రాం ఆఫీసర్స్
  5) ఫీల్డ్ కో ఆర్డినేటర్స్
  6) సోషల్ వర్కర్
  7) ఫీల్డ్ వర్కర్
  8) కమ్యూనిటీ మొబిలైజర్
  9) ఎవాల్యుయేటర్ హోదాల్లో ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ (ఎన్ఐఎంహెచ్), క్లినిక్స్, హాస్పిటల్స్, సైకియాట్రిక్ క్లినిక్స్, రిహాబిలిటేషన్ సెంటర్లు, డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీస్ (డీఎం అండ్ హెచ్‌వో)లలో కాకుండా WHO, ILO, NIN వివిధ ఆరోగ్య పథకాల మంత్రిత్వ శాఖ (మినిస్ట్రీస్)ల్లో
  1) మెడికల్ సోషల్ వర్కర్
  2) సైకియాట్రిక్ సోషల్ వర్కర్
  3) కౌన్సిలర్లు
  4) హెల్త్ ఎడ్యుకేటర్/స్కూల్ సోషల్ వర్కర్ హోదాల్లో అవకాశాలు ఉంటాయి.
- ఇటీవల రాష్ట్రప్రభుత్వం పరిధిలోని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ 101 పోస్టులను మెడికో సోషల్ వర్క్ కోర్సు పూర్తి చేసిన వారి కోసం నోటిఫై చేసింది.
- కుటుంబ, శిశు సంక్షేమం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫ్యామిలీ అండ్ చైల్డ్ వెల్ఫేర్, నేషనల్ హెల్త్ మిషన్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్), ఐసీడీఎస్, ఐసీపీఎస్, డీఎన్‌టీసీఈపీ లలో

### ఐసీడీఎస్

1) ప్రాజెక్ట్ డైరెక్టర్/ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ/ఏపీడీ)
2) చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ (సీడీపీవో)
3) ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్– గ్రేడ్–1 సూపర్‌వైజర్స్
4) కౌన్సిలర్స్
5) సోషల్ వర్కర్

**ఐసీపీఎస్**

1) చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ (సీపీవో)
2) డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ (డీసీవో)
3) కో ఆర్డినేటర్స్
4) సోషల్ వర్కర్
5) కౌన్సిలర్స్‌గా నియామక ప్రకటనలు తరచుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తుంటాయి.

- మానవ వనరుల నిర్వహణలో స్పెషలైజ్ చేసినవారికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) మార్గం సుగమం చేసింది. ఇందులో భాగంగా కార్పొరేట్ వ్యవస్థలు, సంస్థలు, ఫౌండేషన్స్, ఐఎన్‌జీవోలు, ఎన్‌జీవోలు, యునెస్కో, నాబార్డ్, ఐఎల్‌వో, డబ్ల్యూహెచ్‌వో, ఎన్ఐఆర్‌డీ, డీహెచ్ఏఎన్ ఫౌండేషన్, విప్రో, అజీమ్ ప్రేమ్‌జీ, టాటా, అదాని, డాక్టర్ రెడ్డీస్, ఎన్‌టీపీసీ, జీవీకే, జీఎంఆర్, మిలిండా గేట్స్, ఐవోసీ, ఐబీపీ మొదలైన వాటిలో ఎడ్యుకేషన్, హెల్త్, ఎన్విరాన్‌మెంట్, పావర్టీ రిడక్షన్, లైవ్లీహుడ్ ప్రోగ్రాంలలో అవకాశాలు లభిస్తున్నాయి. వీటిల్లో..
  1) ప్రాజెక్ట్ మేనేజర్
  2) ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్
  3) కమ్యూనిటీ మొబిలైజర్
  4) ఫండ్ రైజింగ్ ఆఫీసర్
  5) డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్, కో ఆర్డినేటర్స్
  6) మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్
  7) హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్
  8) హెచ్‌ఆర్ ట్రైనీ
  9) వెల్ఫేర్ ఆఫీసర్/ అడిషనల్ వెల్ఫేర్ ఆఫీసర్/ అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టుల నియామకాల కోసం వివిధ సంస్థలు ప్రకటనలు జారీ చేస్తుంటాయి.
- పై సంస్థలన్నీ రూ.9 వేల నుంచి రూ.60 వేల వరకు వేతనాలు అందిస్తాయి.
- ఉన్నత విద్య అభ్యసించాలనుకుంటే ఎంఫిల్, పీహెచ్‌డీ లాంటివి కూడా చదవవచ్చు. ఇందుకు పలు యూనివర్సిటీలు, సంస్థలు నోటిఫికేషన్లు విడుదల చేస్తుంటాయి. ముఖ్యంగా TISS, NIRD, CESS, NIRMA, CVS పరిశోధనలు చేసే అవకాశం కల్పిస్తున్నాయి.
- ఎంఫిల్, పీహెచ్‌డీ చేసిన వారికి ఉన్నత విద్య, ఉద్యోగావకాశాల పరంగా రీసెర్చ్ అసిస్టెంట్, ప్రాజెక్ట్ అసిస్టెంట్, ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ ఫెలో, యూజీసీ నుంచి ఫెలోషిప్స్, నెట్, జూనియర్ ఎస్ఈటీ క్వాలిఫై అయితే లెక్చరర్లుగా, అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా, యంగ్ ఫెలోస్‌గా వివిధ యూనివర్సిటీలు, కాలేజీల్లో పని చేసే అవకాశం లభిస్తుంది.
- సోషల్ వర్క్ కోర్సును భారతదేశంలో అందిస్తున్న పేరు పొందిన యూనివర్సిటీలు, కాలేజీలు, ఇన్‌స్టిట్యూట్‌లు
  1) టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టీఐఎస్ఎస్), ముంబయి
  2) ఢిల్లీ స్కూల్ ఆఫ్ సోషల్ వర్క్, ఢిల్లీ
  3) కాలేజ్ ఆఫ్ సోషల్ వర్క్, నిర్మల నికేతన్, ముంబయి
  4) డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషల్ వర్క్, క్రైస్ట్ కాలేజీ, బెంగళూరు
  5) మద్రాస్ స్కూల్ ఆఫ్ సోషల్ వర్క్, చెన్నై
  6) జామియా మిలియా ఇస్లామియా, ఢిల్లీ
  7) పుణె యూనివర్సిటీ, పుణె
  8) ఎంఎస్ యూనివర్సిటీ, బరోడా
  9) స్కూల్ ఆఫ్ సోషల్ వర్క్, మంగళూరు యూనివర్సిటీ, మంగళూరు
  10) కార్వే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్
  11) రాజగిరి కాలేజ్ ఆఫ్ సోషల్ సైన్సెస్, కేరళ
  12) లక్నో యూనివర్సిటీ, లక్నో
  13) లయోలా కాలేజీ, తిరువనంతపురం
  14) రోడా మిస్త్రీ కాలేజ్ ఆఫ్ సోషల్ వర్క్ అండ్ రీసెర్చ్ సెంటర్, హైదరాబాద్
- అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ పాలమూరు, తెలంగాణ, మహాత్మాగాంధీ, శాతవాహన యూనివర్సిటీలు పీజీ కోర్సులను అందిస్తున్నాయి. రీసెర్చ్ చేయాలనుకునేవారికి ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ యూనివర్సిటీలు పీహెచ్‌డీ ప్రోగ్రాంను కూడా అందిస్తున్నాయి.
- ఉత్తర తెలంగాణలో కాకతీయ యూనివర్సిటీకి సంబంధించి యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, నాలుగు పీజీ సెంటర్లు (జనగామ, మహబూబాబాద్, భూపాలపల్లి, ఖమ్మం యూపీజీసీల్లో) సోషల్ వర్క్ కోర్సును అందిస్తూ గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయి.
- ఈ కోర్సుకు సంబంధించిన నోటిఫికేషన్లు ఏప్రిల్, మే నెలల్లో ఏటా విడుదల చేస్తారు. డిగ్రీలో ఏ కోర్సు అయినా అంటే బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఎం, నర్సింగ్, ఎంబీబీఎస్, బీటెక్, ఎల్ఎల్‌బీ పూర్తి చేసిన వారు ఎంఎస్‌డబ్ల్యూ కోర్సుకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కోర్సుకు ప్రభుత్వం అన్ని యూనివర్సిటీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తుంది.

**కే సుభాష్**
సోషల్ వర్క్ ఫ్యాకల్టీ
యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ
కాకతీయ యూనివర్సిటీ, వరంగల్

